అంకుసాపూర్‌లో చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న కేటీఆర్

తెర్లుమద్దిలో మల్లికార్జున స్వామి విగ్రహ ప్రతిష్ఠలో గ్రామస్తులతో కేటీఆర్

కేటీఆర్ సేన ఆధ్వర్యంలో నిర్వహించే ఫిదా యూట్యూబ్ చానల్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కేటీఆర్

ముస్తాబాద్‌లో భోజనం చేస్తున్న ఎమ్మెల్యే కేటీఆర్

సభలు సక్సెస్

- బీఆర్ఎస్ శ్రేణుల్లో నయా జోష్
- పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసిన వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- ఎంపీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపు

సిరిసిల్ల/ సిరిసిల్లరూరల్/ముస్తాబాద్, మార్చి 5: పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో సిరిసిల్ల నియోజకవర్గంలోని ముస్తాబాద్, తంగళ్లపల్లి మండలాల్లో బీఆర్ఎస్ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశాలు నిర్వహించారు. పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలిరావడంతో సభలు విజయవంతమయ్యాయి. మధ్యాహ్నం 12.23గంటలకు ముస్తాబాద్‌లో, 2.45 గంటలకు సిరిసిల్ల తెలంగాణ భవన్‌లో తంగళ్లపల్లి మండలాల సన్నాహక సమావేశానికి కేటీఆర్ హాజరయ్యారు. రామన్న ప్రసంగంతో పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం నెలకొన్నది. కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌ను భారీ మెజార్టీ గెలిపించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ హయాంలో చేసిన సమగ్రాభివృద్ధిని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ఎండగట్టారు. కారు ప్రస్తుతం సర్వీసింగ్ కోసం గ్యారేజీకి వెళ్లిందని.. మళ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో వంద స్పీడ్‌తో దూసుకెళ్తుందని అనడంతో.. కార్యకర్తలంతా జైతెలంగాణ.. జై కేసీఆర్.. అంటూ నినదించారు. బీఆర్ ఎస్ ఫలాలును పంచుతున్న రేవంత్‌రెడ్డి.. మందికి పుట్టిన పిల్లలను తన పిల్లలుగా చెప్పుకుంటున్నారన డంతో సభ అంతా నవ్వులమయమైంది. కేటీఆర్ ప్రసంగం ఆద్యంతం ఆకట్టుకునేలా సాగడంతో పార్టీ శ్రేణుల్లో జోష్ నెలకొన్నది.

ముస్తాబాద్ మండల కేంద్రంలోని ఎంఎఆర్ గార్డెన్‌లో నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో నాయకులు, కార్యకర్తలనుద్దేశించి ప్రసంగిస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

కేటీఆర్ ముస్తాబాద్ మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహించిన ఆధ్మాత్మిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తెర్లుమద్దిలో మల్లికార్జున స్వామి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవానికి హాజరయ్యారు. స్థానిక నాయకులతో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రామలక్ష్మణపల్లిలో పెద్దమ్మ ఆలయంలో వార్షికోత్సవానికి హాజరయ్యారు. తర్వాత మాజీ సర్పంచ్ దమ్మ రవీందర్‌రెడ్డి ఇంటికెళ్లారు. ఈ సందర్భంగా సర్పంచ్ దంపతులు కేటీఆర్‌ను సన్మానించారు. ఆయా కార్యక్రమాల్లో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, నాఫ్స్‌కాబ్ చైర్మన్ రవీందర్‌రావు, ఎంపీపీ జనగామ శరత్‌రావు, సీనియర్ నాయకుడు కల్వకుంట్ల గోపాల్‌రావు, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు సురేందర్ రావు, టీఎస్‌పీఎస్సీ మాజీ సభ్యుడు డాక్టర్ చంద్రశేఖర్‌రావు, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు ఎద్దండి నర్సింహారెడ్డి, నాయకులు విజయరామారావు, సర్వర్‌పాషా, కొమ్ము బాలయ్య, యాది మల్లేశ్, శ్రావణ్, సంతోష్‌రావు, జానాబాయి, దబ్బెడ రేణుక పాల్గొన్నారు.

కరెంటు ఉంటుందా ..పోతుందా

-అంకుసాపూర్ గ్రామస్తులను అడిగిన కేటీఆర్

గ్రామంలో కరెంటు ఉంటుందా .. పోతుందా.. మార్పు బాగుందా అని మాజీ మంత్రి కేటీఆర్ తంగళ్లపల్లి మండలం అంకుసాపూర్ గ్రామస్తులను అడిగారు. బాగాలేదని కేటీఆర్‌కు బదులివ్వడంతో నవ్వులు విరిశాయి. మంగళవారం తంగళ్లపల్లి మండలం అంకుసాపూర్‌లోని నూతనంగా ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం గ్రామస్తులతో కేటీఆర్ మాట్లాడారు. అంకుసాపూర్ గ్రామంలో తాము అధికారంలో ఉండగా చాలా అభివృద్ధి చేశామన్నారు. ఎమ్మెల్యేగా గ్రామంలోని సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. చాకలి ఐలమ్మ వీరనారి అని, తెలంగాణ సాయుధ పోరాటం చేశారన్నారు. ఈ సందర్భంగా పలువురు కేటీఆర్‌కు వినతులను అందించారు. యువత, నేతలు సెల్ఫీలు తీసుకోవడానికి ఎడబడ్డారు. కార్యక్రమాల్లో జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, ఎంపీపీ పడిగెల మానస, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, ఫ్యాక్స్ చైర్మన్లు బండి దేవదాస్‌గౌడ్, కోడూరి భాస్కర్ గౌడ్, జిల్లా రజక సంఘ అధ్యక్షుడు దుబ్బాక రమేశ్, మాజీ ఏఎంసీ చైర్‌పర్సన్ సరస్వతి, మాట్ల మధు, వేణుగోపాలరావు, పడిగెల రాజు, జక్కుల నాగరాజు యాదవ్, మీరాల భాస్కర్‌యాదవ్, అర్కుటి మహేశ్, మహేందర్, సంతోష్ గౌడ్, మదన్ రెడ్డి, మల్లారెడ్డి, నాంపల్లి, భాస్కర్, రాంరెడ్డి, కుంటయ్య, నాయకులు ఉన్నారు.

బర్త్ డే బాయ్ 'చిక్కాల'

సెస్ చైర్మన్ చిక్కాల రామారావు జన్మదినం పురస్కరించుకొని తెలంగాణ భవన్‌లో జరిగిన తంగళ్లపల్లి మండల పార్టీ కార్యకర్తల సమావేశంలో చిక్కాల రామారావుకు కేటీఆర్ తనదైన శైలిలో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. బర్త్ డే బాయ్ రామన్న అంటూ సంబోధించి ప్రసంగించారు. తర్వాత కేక్‌ను కోసి, చిక్కాలకు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. పలువురు నేతలు చిక్కాల రామారావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

కలిసికట్టుగా సత్తాచాటాలి

కార్యకర్తలంతా కలిసికట్టుగా పనిచేసి రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో సత్తాచాటాలి. బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్‌కుమార్‌కు భారీ మెజార్టీ ఇవ్వాలి. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దిశానిర్దేశంలో సైనికుల్లా పనిచేయాలి. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని గడప గడపకూ వివరించాలి. కలిసికట్టుగా పనిచేస్తే కరీంనగర్ పార్లమెంట్ స్థానంపై గులాబీజెండా ఎగరడం ఖాయం.

- బొంపల్లి సురేందర్‌రావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు (ముస్తాబాద్)

వినోద్ అన్న గెలుపుకోసం కృషి చేయాలి

బోయినపల్లి వినోద్‌కుమార్ గెలుపు కోసం కృషి చేయాలి. పార్టీ నేతలు, కార్యకర్తలు కసితో పని చేయాలి. ప్రతి ఇంటా తిరిగి ఓట్లే సేలా చూడాలి. తంగళ్లపల్లి నుంచి 18వేల ఓట్లు తీసుకురావాలి. కార్యకర్తలు, పార్టీ శ్రేణులు ఆందోళన పడద్దు. మనకు కేటీఆర్ ఉన్నరు. అన్నింటికీ అండగా ఉంటారు. ఉత్సాహంతో పని చేసి, వినోద్ అన్నను గెలిపించుకోవాలి.

- చిక్కాల రామారావు,సెస్ చైర్మన్ (సిరిస్లిల)

పాఠశాలకు నగదు వితరణ

ఎల్లారెడ్డిపేట, మార్చి 5: తాము చదువుకున్న బడికోసం ఏదైనా చేయాలనే తపనతో మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థులు నగదు వితరణ చేశారు. 1988-89 పదో తరగతి పూర్వ విద్యార్థులు గత ఆదివారం పాఠశాలలో జరిగిన సమ్మేళనంలో పాల్గొని తమ వంతుగా సౌండ్ సిస్టం అందించేందుకు నిర్ణయించుకున్నారు. మంగళవారం రూ.25వేలు అందించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మనోహరాచారి తెలిపారు.

చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయించాలి

బోయినపల్లి, మార్చి 5 : అర్హులైన చిన్నారులకు పల్స్‌పోలియో చుక్కలు వేయించాలని ఎంపీపీ పర్లపల్లి వేణుగోపాల్ కోరారు. మంగళవారం బోయినపల్లిలో అర్హులైన చిన్నారులకు ఆయన పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన వారందరికీ తల్లిదండ్రులు, వైద్య సిబ్బంది పక్కాగా పల్స్ పోలియో చుక్కలు వేయించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో జయశీల, ఎంపీటీసీ బుచ్చమ్మ, సిబ్బంది ఉన్నారు.

చోరీ కేసులో ఏడాది జైలు

ఎల్లారెడ్డిపేట, మార్చి 5 : మండల కేంద్రానికి చెందిన రామిండ్ల సుధీర్ గతేడాది సెప్టెంబర్ 11న మండల కేంద్రంలోని ఓ దుకాణంలో చోరీ చేసినందుకు ఏడాది జైలు శిక్ష, రూ.2 వందల జరిమానా విధిస్తూ ప్రథమ శ్రేణి మెజిస్ట్రేట్ సృజన తీర్పు వెల్లడించినట్లు ఎస్ఐ రమాకాంత్ తెలిపారు. గతేడాది గనగోని బంటికి చెందిన దుకాణంలోని క్యాష్ కౌంటర్ నుంచి రూ.3500 చోరీ జరిగినట్లు గుర్తించి ఠాణాలో ఫిర్యాదు చేశారు. పోలీసులు సుధీర్ చోరీ చేసినట్లు గుర్తించగా కోర్టుకు తరలించారు మెజిస్ట్రేట్ ఎదుట దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నందున న్యాయమూర్తి ఏడాది జైలు శిక్ష, రూ.200 జరిమానా విధించినట్లు ఎస్ఐ రమాకాంత్ తెలిపారు.

కందికట్కూర్‌లో టీఎల్ ఎం మేళా

ఇల్లంతకుంట, మార్చి 5 : మండలంలోని కందికట్కూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టీఎల్ఎం మేళాను మంగళవారం నిర్వహించారు. ఈ మేళాను మండల విద్యాధికారి బన్నాజి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మేళా ప్రదర్శనలో విద్యార్థులు వంద రకాల ప్రాజెక్టులను తయారు చేయడం అభినందనీయమన్నారు. పాఠశాలకు మాజీ సర్పంచ్ ముత్యం అమర్ గౌడ్ వాటర్ ప్యూరిఫైయర్ మినీ ప్లాంట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఇక్కడ ఎంఎన్‌వో శ్రీనివాస్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పావని, లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు సరోజన, రిజ్వానా, కిశోర్, భాగ్యలక్ష్మి, జితేందర్ రాజు తదితరులు ఉన్నారు.

రాజన్న హుండీ ఆదాయం రూ.కోటీ 14 లక్షలు

వేములవాడ టౌన్, మార్చి 5 : వేములవాడ శ్రీపార్వతీ రాజరాజేశ్వర స్వామివారి హుండీ ఆదాయం ఒక కోటీ 14 లక్షలా 2 వేలా 466 రూపాయలు సమకూరినట్లు ఆల య ఈవో కృష్ణప్రసాద్ వెల్లడించారు. మంగళవారం రాజన్న ఆలయ ఓపెన్‌స్లాబ్‌పై నిర్వహించిన ఈ లెక్కింపులో 124.5 గ్రాముల బంగారం, 7.5 కిలోల వెండి సమకూరినట్లు, ఈ ఆదాయం కేవలం 14 రోజులది మాత్రమేనని వెల్లడించారు. ఇక్కడ ఆలయ ఏఈవోలు, పర్యవేక్షకులు,ఆలయ ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది, రాజరాజేశ్వరసేవాసమితి సభ్యుల ఆధ్వర్యంలో 400 మంది భక్తులు ఉన్నారు.

రాజన్న ఆలయ ఉత్సవ కమిటీ నియామకం

వేములవాడ టౌన్, మార్చి 5 : వేములవాడ శ్రీపార్వతీ రాజరాజేశ్వరస్వామివారి ఆలయంలో జరిగే మహాశివరాత్రి జాతర సందర్భంగా రాజన్న ఆలయ ఉత్సవ కమిటీలో 23 మంది సభ్యులను నియమిస్తూ దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఉత్సవ కమిటీలో అనుమల్ల చంద్రం, వడ్డేపల్లి వెంకటరమణ, రాజిరెడ్డి, విజయలక్ష్మి, సాగరం వెంకటస్వామి, పాత సత్యలక్ష్మి, కూరగాయల కొమురయ్య, సంద్రగిరి శ్రీనివాస్, కనికరపు రాకేశ్, నాంపెల్లి శ్రీనివాస్, పులి రాంబాబు, తూము సంతోష్, వకుళాభరణం శ్రీనివాస్, పిల్లి కనకయ్య, సంగె స్వామియాదవ్, జగన్మోహన్‌రెడ్డి, చేపూరి గంగయ్య, చింతపంటి రామస్వామి, కాయితి నాగరాజు, తొట్ల అంజయ్య, ఏనుగు రమేశ్ రెడ్డి, సింగిరెడ్డి నరేశ్‌రెడ్డి, మల్లేశంలు మార్చి 7 నుంచి 9వ తేదీ వరకు ఉత్సవ కమిటీ సభ్యులుగా దేవాదాయశాఖ నుంచి ఉత్తర్వులు వచ్చినట్లు ఆలయ అధికారులు వెల్లడించారు.

వేసవిలో తాగునీటికి ఇబ్బందులు రావద్దు

- కలెక్టర్ అనురాగ్ జయంతి

కలెక్టరేట్, మార్చి 5 : వేసవి కాలంలో తాగునీటి సరఫరాలో ఇబ్బందులు రావద్దని కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో తాగునీటి సరఫరాపై జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలో కలెక్టర్ అనురాగ్ జయంతి మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలోని అన్ని మండలాలు, సిరిసిల్ల, వేములవాడ పట్టణాల్లో నిత్యం తాగునీరు సరఫరాపై ఆరా తీశారు. ఎంపీడీవోలు, ఎంపీవోలు గ్రామాల్లో ప్రతినిత్యం పర్యటించాలని, ఎక్కడా ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని సూచించారు. ఇక్కడ అదనపు కలెక్టర్ గౌతమి, జడ్పీ సీఈవో ఉమారాణి, డీపీవో వీరబుచ్చయ్య, మిషన్ భగీరథ ఈఈలు జానకి, విజయ్‌కుమార్, సిరిసిల్ల వేములవాడ మున్సిపల్ కమిషనర్లు లావణ్య, అన్వేశ్, ఎంపీడీవోలు, ఎంపీవోలు, ఏఈలు పాల్గొన్నారు.

పట్టుదలతో ఏదైనా సాధ్యం

ఇల్లంతకుంట, మార్చి 5 : పట్టుదల ఉంటే ఏదైనా సాధ్యమని పంచాయతీ కార్యదర్శి నిరూపించి, యువతకు ఆదర్శంగా నిలిచారని ఎంపీపీ ఊట్కూరి వెంకటరమణా రెడ్డి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం కిష్టారావుపల్లి కార్యదర్శి లంబాడి శ్రీనివాస్ తొమ్మిది రకాల ఉద్యోగాలు సాధించడంపై శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శ్రీనివాస్ ఆర్టీసీలో సీనియర్ ఆసిస్టెంట్, ఎఫ్‌సీఎల్, బీఎస్ఎన్ఎల్‌లో జేఏవో, గురుకులంలో జూనియర్ లెక్చరర్, మున్సిపాలిటీలో సీనియర్ అకౌంటెంట్ ఇలా పలు ఉద్యోగాలు సాధించి యువతకు ఆదర్శంగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు యాస తిరుపతి, మామిడి రాజు, అల్లెపు రజనీకాంత్, బిగుళ్ల విజయ్, న్యాత అకోశ్‌తోపాటు తదితరులు ఉన్నారు.

పది రోజుల్లో పెళ్లి.. అంతలోనే ఆత్మహత్య

- హైదరాబాద్‌లో ఉరేసుకున్న గోస్కులపల్లె యువతి

చందుర్తి, మార్చి 5: మరో పది రోజుల్లో వివాహం జరుగనుండగా అంతలోనే యువతి ఆత్మహత్య చేసుకున్నది. హైదరాబాద్‌లో జరిగిన ఈ ఘటనతో చందుర్తి మండలం మూడపెల్లి అనుబంధ గ్రామం గోస్కుల పల్లెలో విషాదం నింపింది. వివరాల్లోకి వెళ్తే.. గ్రామానికి చెందిన ముదం విద్యశ్రీ(23) హైదరాబాద్‌లో నాలుగేళ్లుగా సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేస్తున్నది. ఆరు నెలల క్రితం వరకు వర్క్ ఫ్రం హోం ద్వారా విధులు నిర్వహించగా, ఇటీవలే హైదరాబాద్‌లో తన స్నేహితులతో కలిసి హాస్టల్‌లో ఉంటున్నది. కాగా, సోమవారం మధ్యాహ్నం హాస్టల్‌లోని బాత్రూంలో ఉరేసుకోగా గమనించిన హాస్టల్ నిర్వాహకులు, స్నేహితులు దవాఖానకు తరలించారు. పరిస్థితి విషమించడంతో అర్ధరాత్రి మరణించింది. అయితే, ఇటీవలే వేములవాడకు చెందిన ఓ యువకుడితో వివాహ నిశ్చితార్థం జరగగా ఈ నెల 17న వివాహం జరగాల్సి ఉంది. అసలు విద్యశ్రీ ఎందుకు ఆత్మహత్యకు పాల్పడిందనేది సస్పెన్స్‌గా మారింది. కాగా, అల్లారు ముద్దుగా పెంచుకున్న కూతురు ఆత్మహత్య చేసుకోవడంతో తల్లిదండ్రులు దేవయ్య- అంజవ్వ రోదనలు మిన్నంటాయి. మణికొండ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నేడు మల్కపేటలో బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం

కోనరావుపేట, మార్చి 5: మల్కపేట గ్రామంలో బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశాన్ని బుధవారం నిర్వహించనున్నట్లు ఎంపీపీ ఎదురుగట్ల చంద్రయ్యగౌడ్ తెలిపారు. ఆయా గ్రామాల బీఆర్ఎస్ గ్రామాధ్యక్షులు, కార్యకర్తలు, పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి కరీంనగర్ మాజీ ఎంపీ వినోద్‌కుమార్, జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరుకానున్నట్లు వెల్లడించారు. కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

దరఖాస్తుల ఆహ్వానం

సిరిసిల్ల టౌన్, మార్చి 5: జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో ఎస్సీ స్టడీ సర్కిల్‌లో గ్రూప్స్, బ్యాంకింగ్ సర్వీసెస్, స్టాఫ్ సెలెక్షన్, ఉద్యోగాల పోటీల పరీక్షలకు సంబంధించి ఉచిత శిక్షణ కోసం దరఖాస్తుల స్వీకరణ గడువు బుధవారంతో ముగుస్తున్నదని స్టడీ సర్కిల్ ఇన్‌చార్జి హానరరీ డైరెక్టర్ ఎం విజయలక్ష్మి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డిగ్రీ పూర్తి చేసుకున్న నిరుద్యోగ యువత అర్హులుగా పేర్కొన్నారు. www.tsstudycircle.co.in ద్వారా పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. ప్రవేశ అర్హత పరీక్ష ఈ నెల 10న ఉదయం 11 గంటల నుంచి 1 వరకు అగ్రహారంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తారని తెలిపారు.

మద్యం మత్తులో '108'కి డయల్

కోనరావుపేట, మార్చి 5: మద్యం మత్తులో ఓ వ్యక్తి 108 అంబులెన్స్‌కు కాల్‌చేసి నానా హల్‌చల్ చేశాడు. కోనరావుపేట మండలంలోని మామిడిపల్లికి చెందిన వెంకటి మద్యం తాగి మత్తులో శరీరంలో నొప్పులు ఉన్నాయని అంబులెన్స్‌కి కాల్ చేశాడు. అంబులెన్స్ సిబ్బంది వేములవాడ నుంచి గ్రామానికి చేరుకున్నారు. తీరా చూసేసరికి సదరు వ్యక్తి మద్యం తాగి ఇంట్లో ఉన్నాడు. అంబులెన్స్‌కి ఎందుకు కాల్ చేశావని అడుగగా కాళ్లు, చేతులు నొప్పులుగా ఉన్నాయని సమాధానం చెప్పడంతో వైద్య సిబ్బంది నివ్వెరబోయారు. ఇక చేసేదేమి లేక సదరు వ్యక్తిని వేములవాడ ఏరియా దవాఖానకు తరలించారు. ఇదంతా సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది.

ప్రతి భక్తునికీ స్వామి దర్శన భాగ్యం

- ప్రత్యేక ఇంటర్వ్యూలో రాజన్న ఆలయ ఈవో కృష్ణప్రసాద్

వేములవాడ టౌన్, మార్చి 5 : మహాశివరాత్రి జాతర సందర్భంగా వేములవాడ శ్రీపార్వతీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శనానికి వచ్చే ప్రతి భక్తునికీ స్వామి, అమ్మవార్ల దర్శనభాగ్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆలయ ఈవో కృష్ణప్రసాద్ తెలిపారు. రాజన్న ఆలయంలో 7 నుంచి 9వ తేదీ వరకు లక్షలాదిగా తరలివచ్చే భక్తులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. జాతర ఏర్పాట్లపై ఈవో తెలిపిన వివరాలిలా ఉన్నాయి.

ప్రశ్న: మహాశివరాత్రి జాతర ఉత్సవాలకు ఎటువంటి ఏర్పాట్లు చేశారు?

ఈవో: ఎప్పటిలాగానే ఏర్పాట్లు చేస్తున్నాం. సుదూర ప్రాంతాలనుంచి వచ్చే భక్తులకు స్వామివారిని దర్శించుకోవడంలో ఇబ్బందులు తలెత్తకూడదనే లక్ష్యంతో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం.

జాతరకు ఎంత బడ్జెట్ కేటాయించారు?

ఈవో: రూ.2.95 కోట్ల అంచనాతో భక్తులకు ఏర్పాట్లు చేస్తున్నాం.

ఏర్పాట్లు ఎంత శాతం పూర్తయ్యాయి?

ఈవో : తాత్కాలిక సదుపాయాలు 80 శాతం, శాశ్వత ప్రాతికపాదికన చేపట్టిన సౌకర్యాలు 80 శాతం పూర్తయ్యాయి. రేపు మధ్యాహ్నం వరకు ఏర్పాట్లు పూర్తి చేస్తాం. జాతరకు 3 లక్షల మంది వస్తారని అంచనా వేస్తున్నాం.

భక్తులకు దర్శనం ఎలా?

ఈవో : మూడు రకాల క్యూలైన్లను నిర్వహిస్తాం. ఉచిత దర్శనం, శీఘ్రదర్శనం, వీఐపీ దర్శనం ఏర్పాటు చేస్తాం. క్యూలో ఉన్న భక్తులకు తాగునీటితోపాటు మజ్జిగ అందిస్తాం. క్యూలో పక్కన పరిసరాల్లో మరుగుదొడ్లు ఏర్పాటు చేస్తాం.

శివదీక్షాపరులకు ప్రత్యేక ఏర్పాట్లున్నాయా?

ఈవో : శివదీక్షాపరులు ఇరుముడి సమర్పించుకునేందుకు వీలుగా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నాం. శివరాత్రి రోజు సాయంత్రం 4 నుంచి 5 గంటల మధ్య ప్రత్యేక దర్శనం చేసుకోవచ్చు. వీరి కోసం ప్రత్యేక వలంటీర్లను నియమిస్తున్నాం. సాంస్కృతిక కళావేదిక ఏర్పాటుతోపాటు ప్రతిరోజూ భక్తులకు ఉచిత భోజన వసతి కల్పిస్తున్నాం.

ప్రసాదాల తయారీకి ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు?

ఈవో : ప్రధానంగా పులిహారతోపాటు, లడ్డూ తదితర ప్రసాదాలను భక్తులకు అందుబాటులో ఉంచేందుకు అవసరమైన మేరకు తయారు చేయిస్తున్నాం. ప్రతి భక్తునికీ ప్రసాదం అందేలా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నాం. సుమారు 3 లక్షల లడ్డూలను తయారు చేయాలని నిర్ణయించాం. లక్ష పులిహోర ప్యాకెట్లు తయారు చేయిస్తాం. శివరాత్రి రోజు పులిహోర ప్రసాదం ఉండదు.

ధర్మగుండంలో పుణ్యస్నానాలకు ఎలాంటి ఏర్పాట్లు చేస్తున్నారు?

ఈవో : రాజన్న ఆలయ ధర్మగుండంలో పుణ్యస్నానం పవిత్రమైనది. ధర్మగుండంలో అపరిశుభ్రంగా ఉన్న నీటిని తీసేసి మంచినీటితో నింపుతున్నాం. ప్రత్యేకంగా షవర్లు ఏర్పాటు చేస్తాం. దుస్తులు మార్చుకోవడానికి వసతులు సిద్ధం చేస్తున్నాం.

క్యూలో ఎటువంటి సౌకర్యాలు కల్పిస్తున్నారు.

ఈవో : కోడెల క్యూ, ధర్మ దర్శనం, శీఘ్ర దర్శనం క్యూల్లో ఉన్న భక్తుల కోసం మంచినీటితోపాటు, మజ్జిగ ప్యాకెట్లిస్తాం.

శివార్చనకు ఏర్పాట్లు ఎలా చేస్తున్నారు?

ఈవో : సాంస్కృతిక కార్యక్రమాల కోసం మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చొరవతో లక్షలాది భక్తులు వీక్షించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నాం. శివార్చనలో కళాకారులు భరతనాట్యం, కూచిపూడి నృత్యాలతో భక్తులను అలరించనున్నారు.

నేడు బీఆర్ఎస్ మహాధర్నా

సిరిసిల్ల టౌన్, మార్చి 5: కాంగ్రెస్ ఎన్నికల హామీల్లో భాగంగా ప్రజలకు ఇచ్చిన ఉచిత ఎల్ఆర్ఎస్ హామీని విస్మరించి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాక ప్రజలను మోసగిస్తూ డబ్బులు వసూలు చేసేందుకు తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నట్లు బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈమేరకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో బుధవారం ఆర్డీవో కార్యాలయం వద్ద మహాధర్నా చేపడుతున్నట్లు తెలిపారు.

ప్రముఖులకు జాతర ఆహ్వాన పత్రిక అందజేత

జడ్పీ చైర్‌పర్సన్ అరుణ, ఎస్పీ అఖిల్ మహాజన్‌కు ఆహ్వాన పత్రికను అందజేస్తున్న ఆలయ పర్యవేక్షకులు

వేములవాడ టౌన్, మార్చి 5 : జిల్లాలోని ప్రముఖులకు మంగళవారం రాజ న్న ఆలయ ప ర్యవేక్షకులు నాగుల మహేశ్, ఈవో సీసీ ఎడ్ల శివ మహాశివరాత్రి జాతర ఆహ్వాన పత్రికల ను అందజేశారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, ఎస్పీ అఖిల్‌మహాజన్, ట్రైనీ ఎస్పీ రాహుల్‌రెడ్డి, అడిషనల్ ఎస్పీ చంద్రయ్య, అడిషనల్ కలెక్టర్ ఖీమ్యానాయక్, వేములవాడ కోర్టు సీనియర్ సివిల్ జడ్జి సట్టు రవీందర్, జూనియర్ సివిల్ జడ్జి కే జ్యోతిర్మయిని రాజన్నక్షేత్రంలో ఈనెల 7 నుంచి 9వరకు జరిగే మహాశివరాత్రి జాతరలో పాల్గొనాలని వారిని ఆహ్వానించారు.

జాతరకు వచ్చే భక్తులకు అసౌకర్యం కలుగద్దు

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

వేములవాడ టౌన్, మార్చి 5 : మహాశివరాత్రి జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అధికారులకు సూచించారు. మంగళవారం ఆలయ అతిథి గృహంలో అధికారులతో సమావేశ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని, ఆలయ అధికారులు, సిబ్బంది భక్తులతో మర్యాదగా మెలగాలన్నారు. పారిశుధ్యానికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. సమావేశంలో ఆలయ ఈవో కృష్ణప్రసాద్, ఆర్డీవో రాజేశ్, ఏఈవో శ్రీనివాస్, పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు, గోలి శ్రీనివాస్, ఈవో సీసీ ఎడ్ల శివసాయి ఉన్నారు.

వేములవాడ అభివృద్ధికి పాటుపడతా

వేములవాడ, మార్చి 5: ప్రజల అభ్యున్నతికి, నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడతానని ప్ర